నీలగిరి ఎక్స్ ప్రెస్

ఆటవెలది

అక్షరంబు భువిన నాయుధమ్మె మనకు
అక్షరంబె మనల రక్షసేయు
అక్షరంబు నేర్వ నాదరంబు పెరుగు
నక్షరంబు నెపుడు నక్షయంబు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 172 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 27-9-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00





## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

- ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్
- భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

**వాషింగ్టన్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు.


-మిగతా 2 లో



## మహిళలతో పెట్టుకుంటే అంతే సంగతులు

- కేటీఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క
- రవీంద్రభారతిలో బతుకమ్మ ఉత్సవాలకు హాజరు

**హైదరాబాద్ సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహిళలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడరని మంత్రి సీతక్క హెచ్చరించారు. సొంత ఇంట్లో ఆడపడచుకు న్యాయం చేయలేని వారు తమపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం గాంధీ భవన్ లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారని.. మాజీ మంత్రి కేటీఆర్ కు ఇది తగునా..? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం కానుందని ఉద్ఘాటించారు. మహిళా కాంగ్రెస్‌ను -మిగతా 2 లో



## ఒక్కో మహిళ ఖాతాలో రూ.10 వేలు

- 75 లక్షల మంది మహిళా ఖాతాలో జమ
- బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయం
- మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం

**న్యూఢిల్లీ/పాట్నా,**
అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ

-మిగతా 2 లో

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జీఓ జారీ**


- కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు
- ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ






**హైదరాబాద్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే

-మిగతా 2 లో



## ట్రంప్‌తో పాక్ ప్రధాని భేటీ

- గొప్ప నేతలతో సమావేశమంటూ అమెరికా అధ్యక్షుడి పొగడ్తలు

**వాషింగ్టన్**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో కూడా పాల్గన్నారు. ఈరోజు గొప్ప నాయకులు వస్తున్నారు, వారితో ఇక్కడే సమావేశం జరుగుతుందంటూ సమావేశానికి ముందు ట్రంప్ విలేకర్లతో వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారమే ట్రంప్, షరీఫ్ సమావేశమయ్యారు. అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో దాదాపు గంటా 20 నిముషాలు పాటు ఈ సమావేశం సాగింది. ఓవల్ ఆఫీసులో జరిగిన ఈ సమావేశానికి మీడియాను దూరంగా వుంచారు. అమెరికా అధ్యక్షుడితో షరీఫ్ మొదటి సమావేశం ఇదే. 2019లో ఇమ్రాన్ ఖాన్ తర్వాత ఇంతవరకు పాక్ ప్రధాని ఎవరూ ఓవల్ ఆఫీసులో అడుగుపెట్టలేదు. ద్వైపాక్షిక

-మిగతా 2 లో



## తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

- ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు

**హైదరాబాద్ సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారింగా ఉన్న శివధర్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేస్తున్నారు. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామానికి చెందినవాడు. ప్రైమరీ స్కూల్ నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లో -మిగతా 2 లో

## అప్రమత్తంగా ఉండాలి



- కలెక్టర్లకు సీఎం రేవంత్ ఆదేశం
- లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- భారీ వర్షాలపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో -మిగతా 2 లో



## రష్యా ఆర్మీలో 27 మంది భారతీయులు

- భారత విదేశాంగ శాఖ వెల్లడి

**న్యూఢిల్లీ, -**
ప్రస్తుతం రష్యా సైనిక దళంలో 27 మంది భారతీయులు పనిచేస్తున్నారని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఈ విషయంలో తాము ఆ 27 మంది బాధిత కుటుంబ సభ్యులతో టచ్‌లో ఉన్నామని ఆ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. రష్యా ఆర్మీలోకి భారతీయ పౌరులను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని మరోసారి కోరుతున్నామని, దీని వల్ల వారి జీవితం, ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం జరుగుతున్న క్రమంలో కొన్ని రిక్రూట్‌మెంట్ సంస్థలు భారత దేశంలోని నిరుద్యోగులను మభ్యపెట్టి రష్యా సైన్యంలో చేర్చాయని ఆయన చెప్పారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

**తడిసి ముద్దయిన నగరం**

- ఇబ్బందులు పడ్డ నగర వాసులు
- పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్
- కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్


**హైదరాబాద్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరిం చాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి.
దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.
ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ,
నాచారం,

-మిగతా 2 లో



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**బీఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి**



**హైదరాబాద్,**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇటీవల మృతిచెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దీంతో అభ్యర్థి పేరును పార్టీ వెల్లడించింది.అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా పార్టీ అవకాశం

-మిగతా 2 లో

# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

(మొదటి తరువాయి)



అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.


# మహిళలతో పెట్టుకుంటే అంతే సంగతులు

(మొదటి తరువాయి)



మరింత బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని... మహిళలను బస్సు ఓనర్లను చేశామని ఉద్ఘాటించారు. అభయహస్తం నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాజేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు. మరోవైపు... రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రవీంద్రభారతిలో పువ్వుల బతుకమ్మ పాటను ఆవిష్కరించారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పువ్వుల బతుకమ్మ పాటను "V"కె సంస్థ నిర్వాహకులు రూపొందించారు. సింగర్స్ గడ్డం సంతోష్, శ్రీనిధి పువ్వుల బతుకమ్మ పాటను ఆలపించగా.. నయని పావని నటించింది. ఈ సందర్భంగా సింగర్స్, నాయని పావనీని మంత్రి సీతక్క, కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ సన్మానించారు.

# ఒక్కో మహిళ ఖాతాలో రూ.10 వేలు



(మొదటి తరువాయి)

సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశు పోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి తరువాయి)

ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243D, 243 తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, SC, ST, BC లకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి





ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ BC కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగం కు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

# తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

(మొదటి తరువాయి)

చదువుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేసి తర్వాత సివిల్ సర్వీసెస్ క్లియర్ చేసి 1994లో ఇండియన్ పోలీస్ సర్వీస్‌లోకి ప్రవేశించారు. ఏఎస్పీగా విశాఖపట్నంలోని అనకాపల్లి, నర్సీపట్నం, చింతపల్లిలో పని చేశారు. గ్రేహౌండ్స్ స్క్వాడ్రన్ కమాండర్‌గా, బెల్లంపల్లి, ఆదిలాబాద్, నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు జిల్లాల ఎస్పీగా సేవలందించారు. జిల్లాల ఎస్పీగా, డీఐజీ ఎస్ఐబీగా మావోయిస్టుల అణిచివేతలో కీలక పాత్ర పోషించారు. 2014-2016 మధ్యన తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. 2016 నయీం ఎన్‌కౌంటర్‌లో ఆపరేషన్‌ను ప్లాన్ చేశారు.ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పని చేశారు. నల్గొండ, శ్రీకాకుళం, నెల్లూరు, గుంటూరు ఎస్పీగా పని చేస్తున్న సమయంలో అనేక సెన్సేషనల్ కేసులను పర్యవేక్షించారు. 2007లో మక్కా మసీదులో బాంబు పేలుళ్ళ, పోలీసు కాల్పులలో 14 మంది చనిపోయిన సంఘటన తర్వాత హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా శివధర్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. అత్యంత ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన ఆ సమయంలో రాత్రి పగలు శ్రమించి, అన్ని వర్గాల ప్రజలలో ధైర్యం నింపి శాంతి భద్రతలను సమర్థవంతంగా కాపాడారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో రోడ్ భద్రత కోసం ఆరైవ్ అలైవ్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా పనిచేశారు. పర్సనల్ వింగ్‌లో ఐజి, అడిషనల్ డీజీగా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మళ్ళీ శివధర్ రెడ్డి నియామకం అయ్యారు. గ్యాలంట్రీ మెడల్, పోలీస్ మెడల్, ప్రెసిడెంట్ మెడల్, ఐక్యరాజ్యసమితి మెడల్ సహా అనేక అవార్డులను శివధర్ రెడ్డి అందుకున్నారు.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

(మొదటి తరువాయి)



కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతినగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యూకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్, బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట, బహదూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్‌బాగ్, అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్ మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహ

# ట్రంప్‌తో పాక్ ప్రధాని భేటీ

(మొదటి తరువాయి)

సంబంధాలు, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లతో పాటు పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

# అప్రమత్తంగా ఉండాలి



ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ-కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి తరువాయి)

కల్పించిందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని సునీత పేర్కొన్నారు.

# 2,417 మంది భారతీయుల బహిష్కరణ..

## అమెరికా గణాంకాల విడుదల



**న్యూఢిల్లీ**

ఈ ఏడాదిలో ఇప్పటివరకు 2400 మందికి పైగా భారతీయులను అమెరికా బహిష్కరించిందని విదేశాంగ శాఖ శుక్రవారం తెలిపింది. ఆ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మాట్లాడుతూ భారత్ చట్ట విరుద్ధ వలసలకు వ్యతిరేకమని, చట్టబద్ధంగా ప్రజలు వలస వెళ్లే మార్గాలను ప్రోత్సహించాలనుకుంటోందని తెలిపారు.జనవరి నుంచి ఇప్పటివరకు 5,417 మంది భారతీయులు అమెరికా నుంచి బహిష్కరించబడ్డారని లేదా స్వదేశానికి పంపించివేయబడ్డారని ఆయన తెలిపారు.

## 2025 సెప్టెంబర్ 27, శనివారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం
**తిథిజి**
**పంచమి:** Sep 26, 9:33 AM - Sep 27, 12:04 PM
**షష్ఠి:** Sep 27, 12:04 PM - Sep 28, 2:27 PM
**నక్షత్రం**
**అనురాధ:** Sep 26, 10:09 PM - Sep 28, 1:08 AM
**సూర్యోదయం:** 6:09 AM
**సూర్యాస్తమానం:** 6:04 PM
**శుభ సమయాలు**
**అమృతకాలం:** 1:26 - 3:14 PM
**అభిజిత్ ముహూర్తం:** 11:43 AM - 12:30 PM
**అశుభ సమయాలు**
**రాహుకాలం:** 9:08 - 10:37 AM
**యమగండం:** 1:36 - 3:05 PM
**వర్జ్యం:** 7:23 - 9:10 AM
**గులికా:** 6:09 - 7:38AM

# చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలు

- జాతీయ బీసీ సంక్షేమ సంఘంఆధ్వర్యంలో.



**దేవరకొండ సెప్టెంబర్ 26. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఒక వీర వనిత తొలి భూ పోరాటానికి నాంది పలికిన నాయకురాలు, భూస్వాములు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి భూమి కోసం భుక్తి కోసం నినదించిన ఐలమ్మ. తమ ఇంటినే ఉద్యమ కార్యాలయంగా మార్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, నేటి మహిళలు చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని బహుజనులు ఆదర్శంగా తీసుకుని రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి భాస్కరాచారి, ఎండి రంజాన్ బేగ్, దామెర శ్యాంసన్, గడ్డం బిక్షమయ్య, అప్పం వీరయ్య, లావుడి భాషా నాయక్, ఎండి ఖాదర్ బాబా, పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, పెరికేటి శ్రీనివాస చారి, రెడ్డి యాదయ్య, సురకారం దశరథం గౌడ్, భీమగోని శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**మానకొండూరు, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూరు మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీర మహిళ చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జడ్పీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాల్లపెల్లి శేఖర్ గౌడ్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె పోరాటం తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమని, ఆమె త్యాగాలను యువత గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పడాల సతీష్ గౌడ్, కొత్తకొండ నాగరాజు, గడ్డం సంపత్, తాల్లపెల్లి పర్శరములు గౌడ్, పిండి సందీప్, వుండింటి అంజనేయులు, బొజ్జ రమేష్, తాల్ల రవీందర్, పిట్టల నరేష్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు.

# పీడిత ప్రజలకు ధైర్యం నింపిన యోధురాలు ఐలమ్మ

కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు



**వనపర్తి సెప్టెంబర్ 26( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో శనివారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎమ్మెల్యే ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, నాయకురాలు కల్పన, శ్రీనివాస్ గౌడ్, బాశెట్టి శ్రీనివాసులు, ప్రవీణ్, తిరుమల్ తదితర నాయకులు పాల్గొని ఆమె త్యాగ స్ఫూర్తిని స్మరించారు. అదేవిధంగా టిఆర్ఎస్ కార్యకర్తలు నిరంజన్ రెడ్డి స్వగృహంలో, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ సమక్షంలో, నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతాంగ ఉద్యమానికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ, పీడిత ప్రజలకు ధైర్యం నింపిన పోరాట యోధురాలని కొనియాడారు. జయంతి సందర్భంగా అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఐలమ్మ ఔన్నత్యాన్ని ప్రస్తావిస్తూ, ఆమె చూపిన పోరాట మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల ఆత్మగౌరవం కనిపించింది

### -ఎమ్మెల్యే బాలు నాయక్.



**దేవరకొండ సెప్టెంబర్ 26. (నీలగిరి ఎక్స్ ప్రెస్ ).**
దేవరకొండ మండలం, మైనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల కొర్ర తండాలో "ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ" కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై,నూతన గృహాన్ని ప్రారంభించి, ఇంటి యజమాని గీతా – సురేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు చూస్తుంటే ఆనందంతో నా కళ్లు చెమ్మగిల్లుతున్నాయని, ఆ భగవంతుడు ఇచ్చిన ఈ అవకాశంతో నా మనస్సు ఉప్పొంగి పోతుంది. ఈ జన్మకు ఇంతకంటే మధుర క్షణాలు లేవు. పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన సొంతింటి కల నెరవేర్చే అవకాశం రావడం నా అదృష్టం. నా జన్మ ధన్యం. ఎన్నికల హామీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గురించి నాటి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబితే ప్రతిపక్షాలు హేళన చేశారు అని అన్నారు. ఈ ప్రభుత్వానికి నిధులు లేవని, కేవలం ఇండ్ల కోసం కాగితం ముక్కలిచ్చి ప్రజలను మోసం చేస్తారని ఎద్దేవా చేశారు. అవన్నీ వట్టిమాటలేనని అవాకులు చెవాకులు పేల్చారు. ఆ హామీలను నిజం చేస్తూ నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేయడమేగాక ఇప్పుడు గృహప్రవేశాలు చేసుకోవడం ఆనందదాయకం. రాజకీయ ప్రమేయం లేకుండా, కమీషన్లకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నాం అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించారు. ఇప్పుడు మళ్లీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మళ్లీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతోందని,ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , రాష్ట్ర మంత్రులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ముందుకు సాగుతోందని అన్నారు.
పేదలకు ఇండ్లు కడితే కమీషన్లు రావన్న ఆలోచనతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కట్టి భారీ అవినీతికి పాల్పడింది. ఏకంగా గృహ నిర్మాణ శాఖనే లేకుండా చేసింది. రాష్ట్రం ఏర్పడే నాటికే ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో పేదలకు ఏడాదికి లక్ష ఇండ్లు కట్టించినా పదేళ్లలో పది లక్షల ఇండ్లు దక్కేవి. కేవలం ధనాశతోనే ఈ పథకాన్ని పక్కన పెట్టారు. ఎన్ని సంవత్సరాలు బ్రతికామన్నది ముఖ్యం కాదు,ఏం సాధించాం,ఎంత మంది అభిమానాన్ని సంపాదించామన్నదే జీవితంలో గొప్పది. ప్రజలు ఇచ్చిన అధికారం కుటుంబ ప్రయోజనాలు, స్వార్థం కోసం కాదు. రాష్ట్ర ప్రగతి, పేదల సంక్షేమం కోసం పాటు పడితే కావడం నా పూర్వజన్మ సుకృతం.
మైనంపల్లి గ్రామం నా ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఓట్లు వచ్చిన గ్రామం అని అన్నారు.మైనంపల్లి గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల ముఖ్య నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిమనగుంటపల్లిలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు



**వనపర్తి సెప్టెంబర్26( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంత్యోదయ ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతిని పురస్కరించుకుని చిమనగుంటపల్లి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుని చిత్రపటానికి వనపర్తి జిల్లా బిజెపి కార్యదర్శి పెద్దిరాజు నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో గ్రామ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. తరువాత ప్రధానమంత్రి ఆవాస్ యోజనతో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో అవకతవకలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై పంచాయతీ కార్యదర్శితో పెద్దిరాజు చర్చించారు.

# మత్స్యకారుల సమస్యలపై వినతిపత్రం అందజేసిన నరసింహారావు




**తుక్కుగూడ,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం మండలం రావిరాల గ్రామానికి చెందిన పాశం నరసింహారావు మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మత్స్యకారుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మత్స్యకారులకు వచ్చే అవకాశాలను ముందుగానే తెలియజేయాలని ఆయన కోరారు. మత్స్యకారుల శాఖ అధికారి పూర్ణిమ మాట్లాడుతూ "వలలు, పథకాలు, గంగపుత్రులకు సంబంధించిన సమాచారం వచ్చిన వెంటనే మత్స్యకారులకు తెలియజేస్తాం" అని హామీ ఇచ్చారు.నూతన బాధ్యతలు చేపట్టిన నరసింహారావును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కరెన్సీ నోట్లతో దేవి అలంకరణ

- -ప్రకాశం గంజిలో ప్రత్యేక ఆకర్షణ





**కరీంనగర్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రకాశం గంజిలోని రాచర్ల శ్రీదేవి–రమేశ్ కుటుంబం నిర్వహిస్తున్న దేవి నవరాత్రులు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఐదవ రోజు ప్రత్యేక అలంకరణలో భాగంగా కరెన్సీ నోట్లతో చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది.చిన్నారులు సాంప్రదాయ నృత్యాలతో సందడి చేస్తూ పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. ప్రతిరోజూ భిన్నమైన అలంకరణలతో దేవి దర్శనం ప్రత్యేకంగా నిలుస్తోంది.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేటలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మ సేవలను స్మరించుకుంటూ స్థానికులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ మాట్లాడుతూ "నిజాం సైన్యానికి, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాలి. ఆమె ధైర్యం, త్యాగం తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగభూషణం, లలిత, భీమా అర్జున్, రావిరాల శ్రీనివాస్ నేత, రవి, శ్రీనివాస్‌తో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప కాలనీ ముఖద్వారం శంకుస్థాపన ఘనంగా



**గాజుల రామారం,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గాజుల రామారం డివిజన్ మెట్కని గూడలోని అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న కాలనీ అయ్యప్ప దేవాలయంతో పాటు ముఖద్వారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ హాజరై శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కాలనీ ముఖద్వారం అనేది అభివృద్ధికి ప్రతీక. కాలనీ వాసులంతా ఐకమత్యంగా, సమన్వయంతో ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జయరాం, ప్రధాన కార్యదర్శి నరేంద్ర సర్కార్, సలహాదారులు ఈశ్వర్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్ ముదిరాజ్, తిరుపతి రెడ్డి, రాజు గౌడ్, సతీష్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు కూన శ్రీశైలంకు ముఖ్య అతిథిగా ఆహ్వానం



**షాపూర్ నగర్,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్‌లో బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం శ్రీశైలంను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆయన నివాసంలో గాజులరామారం, షాపూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు బతుకమ్మ వేడుకలకు ఆహ్వానం అందించగా, వీనస్ ఎంక్లేవ్ కాలనీ వాసులు దసరా ఉత్సవాలకు పాల్గొనాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన శ్రీశైలం సానుకూలంగా స్పందించారు. ప్రజల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉత్సవాల్లో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పవన్ కుమార్ గుప్తా, శేఖర్, వల్లపు వేణు, సురేష్, తాటి చంద్రకాంత్, హర్ష గుప్తా, లక్ష్మణ్, ఆనంద మారుతి, ప్రియాంక, శిల్పతో పాటు నియోజకవర్గం ప్రజలు, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అచ్చంపేట అభివృద్ధికి రూ.30 కోట్లు

## బతుకమ్మ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అచ్చంపేట పట్టణానికి రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లురవి ఆశీస్సులతో పట్టణంలో సీతారాల గుట్ట పరిసర ప్రాంతంలో ఏడెకరాల విస్తీర్ణంలో వైఎస్ఆర్ పార్క్, రూ.8 కోట్లతో రాజీవ్, ఎన్టీఆర్ మినీ స్టేడియం విస్తరణ, కళాభారతి నిర్మాణం వంటి పనులు త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు .పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అచ్చంపేట రూపురేఖలు త్వరలోనే మారనున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా సీతారాల గుట్టను సందర్శించి నల్లమల్ల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మురళి, స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# చేయూత పింఛన్లు సకాలంలో అందించాలి



## లబ్ధిదారుల విజ్ఞప్తి

**బోడుప్పల్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పక్కన ఉన్న పోస్టాఫీస్‌లో గురువారం నుంచి చేయూత పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. పింఛన్ పొందుతున్న లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రతినెల మొదటివారం లోపే పింఛన్లు అందించాలన్నది తమ ప్రధాన అభ్యర్థనగా పేర్కొన్నారు.గతంలో వేలిముద్రల ఆధారంగా పింఛన్లు అందించగా, ప్రస్తుతం ఫేస్ స్కానింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ విధానం కొందరికి సులభంగా పనిచేస్తున్నప్పటికీ, మరికొందరికి స్కానింగ్ సమస్యలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పింఛన్ పొందే వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులకు సకాలంలో, సౌకర్యవంతంగా పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు.

నేను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అప్పటి నుంచి పింఛను తీసుకుంటున్నాను అయితే గత రెండు నెలలుగా ఫేస్ స్కానింగ్ పద్ధతి పెట్టడం వలన స్కానింగ్ చేసేటప్పుడు రెండు కండ్లు మూయడం తెరవడం చేయాలి కానీ నాకు కంటి సమస్య వుండటం వల్ల స్కానింగ్ అవడం లేదు కాబట్టి అధికారులు స్పందించి మార్గం చూపలగారని కోరుచున్నాను.

**మోతకానీ ఎల్లమ్మ**





పింఛన్లు ఇచ్చే విధానంలో ఫేస్ స్కానింగ్ చేసి ఇచ్చిన వేలిముద్రలు పెట్టి ఇచ్చిన మాలాంటి దివ్యాంగులకు ప్రతిసారి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుంది గతంలో రెండు సార్లు బ్యాంకు ఖాతాల్లో పింఛన్ డబ్బులు వేస్తామని పాస్ బుక్ జీరాక్స్ కాపీలు తీసుకున్నారు కానీ బ్యాంక్ ఖాతాలో డబ్బులు వేయడం లేదు ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి ఖాతాలో పింఛన్ డబ్బులు జమచేయాలి.

**తుక్కోజి అమరేందర్**
**బోడుప్పల్ వికలాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు**

# ఫలించిన ఎస్సిడిడి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ పోరాటం...

- యాదాద్రి భువనగిరి జిల్లా డీఎస్సీడీవో గా సాహితీ పరంకుశం...
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లకు కృతజ్ఞతలు..
- సహకరించిన టీఎన్జీవో, హెచ్ డబ్ల్యు ఓ అసోసియేషన్ లకు అభినందనలు...
- మహిళా ఉద్యోగులను అగౌరవపరుస్తే ఊరుకునేది లేదు ...
- తెలంగాణ ఎస్సీ అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ...

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ యాదాద్రి జిల్లా డి ఎస్ సి డి ఓ గా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సాహితి పరంకుశమును నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు జిల్లా ఎఫ్ ఎ సి., డిఎస్సిడిఓ గా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్ ను విధుల నుండి తప్పించారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇదిలా ఉండగా యాదాద్రి జిల్లా ఎస్సిడిడి (ఎఫ్ ఎ సి) గా గత మూడు నెలల క్రితం విధులలోకి వచ్చిన శ్యాంసుందర్ వివాదాస్పద నిర్ణయాలతో మినిస్టీరియల్ సిబ్బందికి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ కు కొరకరాని కొయ్యగా మారి ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే. ముఖ్యంగా మహిళలు అని చూడకుండా నానా దుర్భాషలాడుతూ వారికి ఏమాత్రం గౌరవం ఇవ్వకుండా నీచంగా వ్యవహరించినట్లుగా ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ నూతన కార్యవర్గం వెంటనే రంగంలోకి దిగి టీఎన్జీవో, హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, అండగా నిలిచిన మినిస్టీరియల్ ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కె.లత, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం యాదాద్రి జిల్లా శాఖ ల సమన్వయంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి యాదాద్రి జిల్లా డీఎస్సీడిఓ కార్యాలయ ముట్టడిలో పాల్గొన్న విషయం తెలిసిందే.ఈ విషయమై యాదాద్రి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు డీఎస్సీడివో కార్యాలయానికి వచ్చి గంటన్నర సేపు జిల్లా మినిస్టీరియల్ హెచ్ డబ్ల్యు ఓ స్టాప్ తో విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. విచారణ జరిగిన 48 గంటలు గడవకముందే డీఎస్సీడీవో శ్యాంసుందర్ ను విధుల నుంచి తప్పించి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సాహితికి ఆ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు, సహకరించిన ఎడిషనల్ జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు (లోకల్ బాడీస్) కు, తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ, ఉమెన్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కె.లత ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా సంఘటనకు సంబంధించిన పూర్వపరాలను పరిశీలిస్తే తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్ పదవి బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గం తక్షణమే రంగంలోకి దిగి సిబ్బందిపై వేధింపులు, మహిళా ఉద్యోగుల ను అవహేళన పరచడాన్ని నిరసిస్తూ విజయవంతంగా పోరాటం చేసి డీఎస్సిడివో అధికారిని సాగనంపటం స్వాగతించాల్సిన విషయమని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ పేర్కొన్నారు. మినిస్టీరియల్ సిబ్బందిపై జిల్లా అధికారులు చిన్నచూపు చూసినా, కక్ష సాధింపు చర్యలకు దిగినా సహించేది లేదని ఉప్పు సత్యనారాయణ హెచ్చరించారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కు ప్రజలలో మంచి పేరు వచ్చేలా సిబ్బంది నిరంతరం కష్టపడుతూన్నారని అన్నారు.తాలూకా, జిల్లా అధికారులు మరియు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల సమన్వయంతో పని చేసుకుంటూ వెళ్తూ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మన సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కు మంచి పేరు తీసుకొచ్చేలా ముందుకు వెళ్లడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా తమ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్న కమిషనర్ మేడం అడిషనల్ డైరెక్టర్ సి.శ్రీధర్ మినిస్టీరియల్ స్టాప్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది.

# స్థానిక ఎన్నికల నిర్వహణపై శిక్షణపారదర్శకతకు ప్రాధాన్యం





**కరీంనగర్,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్థానిక సంస్థల ఎన్నికలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, ఎప్పుడైనా ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉండేలా శిక్షణ పొందాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని, స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు వంటి సౌకర్యాలు ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని, పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, హ్యాండ్‌బుక్‌లో పేర్కొన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సందేహాలను నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలని సూచించారు. చెక్‌లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రోత్సవం భక్తజన నిరాజనం

-కరుణించమ్మ మహాలక్ష్మి తల్లి

-అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త





**కడ్తాల్,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కడ్తాల్ మండల కేంద్రంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు అమ్మవారు. విభిన్న రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. కడ్తాల్ కు చెందిన శ్రీ దుర్గా మాత మిత్రమండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతకు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ దంపతులు గంప వంశిక వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు అమ్మవారు. మహాలక్ష్మి గా దర్శనమిచ్చారు. గంప రాజేశ్వర్, విశ్వనాథం గుప్తా లు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ దుర్గామాత శక్తి స్వరూపిణి అని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరిన కోరికలు నెరవేర్చే తల్లి అని ఆయన అన్నారు. నవరాత్రోత్సవం భక్తజన నిరాజనం తో అమ్మవారిని మొక్కుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం ప్రగాఢ నమ్మకంతో అమ్మవారిని కొలవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లాల్కోట నరసింహ దుర్గామాత మిత్రమండలి అధ్యక్షుడు ధోనాదుల మహేష్, హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రైతు నాయకులు జగదీష్, నరసింహ, బిఆర్ఎస్ నాయకులు కంబాలపల్లి అంజి, సిద్ది గారి సురేష్, కొప్పు కృష్ణ, గూడూరు పెంటారెడ్డి, రాములు, శ్రీకాంత్ రెడ్డి, సన్నీ గౌడ్, దుర్గామాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం

- కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి





**మంచాల సెప్టెంబర్ 26( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు . తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంచాలలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ చీమల జంగయ్య , అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, నాయకులు గుడిమల్ల చంద్రయ్య , మారగోని మాసయ్య గౌడ్ , మార సురేష్ , అంతటి రాజు గౌడ్ , చెరుకు నర్సింహా , అశ్వల బాలరాజు , శ్రీనివాస్ నాయక్ , పాండాల శ్రీనివాస్, మొగిలి మహేష్ , తదితరులు పాల్గొన్నారు.

# వాసుదేవరావుకు కరీంనగర్‌లో ఘన స్వాగతం






**కరీంనగర్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బీజేపీ రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు చేపట్టిన దేవకీ వాసుదేవరావు తొలిసారి కరీంనగర్‌కు విచ్చేయగా, శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కన్న కృష్ణ, చిట్టుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వైశ్యులకు రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పించాలని కోరారు.వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసుదేవరావుకు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో కన్న కృష్ణ, చిట్టుమల్ల శ్రీనివాస్, సుద్దాల వెంకటేష్, కొలిపాక శ్రీనివాస్, కాచం రాజేశ్వర్, రాచమళ్ళ భద్రయ్య, అక్కినపల్లి నాగరాజు, వేణు, జీడిగే సాయి, ఆల్లంకి సంతోష్, బోడ్ల శ్రీరాములు, లక్ష్మన్, జగదీశ్వర్, బండ అజయ్ రామ్, నవీన్, పైడ రవి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ.

- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహించిన మహిళలు.





**ఎలిగేడు, సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నెలకొల్పిన దుర్గామాత ఐదవ రోజు మహాలక్ష్మి అవతారంలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూజారి గరిమెళ్ళ మురళి ఆధ్వర్యంలో తీర్థ ప్రసాద వితరణ జరిగింది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హైడ్రా బాధితులకు అండగా నిలుస్తాం

- వివేకానంద్



**గాజుల రామారం,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్**

గాజుల రామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్, గాలి పోచమ్మ బస్తీలలో ఇటీవల హైడ్రా అధికారులు కూల్చివేసిన ఇళ్లను పరిశీలించేందుకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పర్యటించారు. బాధితులను పరామర్శించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “సర్వే నెంబర్ 307లో ఎన్నేళ్లుగా నివాసం ఉంటున్న పేద కుటుంబాల ఇళ్లను పండుగ పూట కూల్చివేయడం అత్యంత దారుణం. రెక్కాడితే గానీ డొక్కాడని ప్రజల జీవనాధారాన్ని నాశనం చేయడం అన్యాయమైంది. త్వరలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పూర్తి సమాచారం అందజేసి, నిజమైన బాధితులకు అండగా నిలిచి న్యాయం చేస్తాం” అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయా బస్తీల వాసులు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాధితుల ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.



**ఎలిగేడు, సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి అణగారిన వర్గాలకు ఆదర్శంగా నిలిచిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ( చాకలి)ఐలమ్మ 130వ జయంతి వేడుకలు శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. భూస్వామ్య, పెత్తందార్ల అరాచకాలను ఎదిరించి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ అలుపెరుగని పోరాటం చేసిన ఐలమ్మ తెగువ, స్ఫూర్తి ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముంజంపల్లి రాకేష్, అనిల్, ఓదెలు, మహేష్,రాజు, వివిధ కుల సంఘం నాయకులు అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి వినోద్, బలంతుల శంకర్, గుజ్జుల నంబయ్య తదితరులు ఉన్నార్ను.

# నిఫా అవార్డుతో ఢిల్లీ నుండి రామగుండం చేరుకున్న ప్రమీల నగేష్‌కు ఘన స్వాగతం



**రామగుండం,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

దేశ రాజధాని ఢిల్లీలో నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్ & యాక్టివిట్స్ (నిఫా) సంస్థ 2025 రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు ప్రమీల నగేష్ గురువారం రామగుండం చేరుకున్నారు. ఆమెను రైల్వే స్టేషన్ వద్ద సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ సభ్యులు పూలమాలతో ఘనంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ, “దేశవ్యాప్తంగా కళా, సేవా రంగాల్లో విశేష సేవలందించిన 48 మందిలో తెలంగాణ నుండి ఎంపికైన ఇద్దరిలో ప్రమీల నగేష్ ఒకరుగా నిలవడం గర్వకారణం” అని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని, ఆమెతో పాటు సమతా ఫౌండేషన్ సభ్యులందరికీ ఇలాంటి అవకాశాలు రావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరు లవన్ కుమార్, గన్న మహేష్, చైతన్య పాఠశాల టీచర్ సంపత్, వరలక్ష్మిలు పాల్గొని ప్రమీలకు అభినందనలు తెలిపారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

: సాగర్ రోడ్డులో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ “1919లో జన్మించిన ఐలమ్మ స్వతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ధీరవనిత” అని పేర్కొన్నారు. జిల్లా నాయకులు రేపాల పురుషోత్తం రెడ్డి, తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, సజ్జల నాగిరెడ్డి, పెద్దబోయిన వీటి యాదవ్ ఐలమ్మ పోరాటాన్ని కొనియాడారు. కార్యక్రమంలో కొంగరి వెంకటరమణ, బండారు ప్రసాద్, జొన్నగడ్డ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్షిప్ టోర్నీకి చికిత ఎంపిక




**ఎలిగేడు, సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బంగ్లాదేశ్ వేదికగా జరిగే ఏషియన్ ఆర్చరీ ఛాంపియన్షిప్ తెలంగాణ యువ ఆర్చరీ ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత ఎంపికైంది. గురువారం సోనీపెట్ (హర్యానా) వేదికగా జరిగిన ట్రయల్స్ లో చికితా సత్తా చాటి ఎంపికైంది. అంతర్జాతీయ స్థాయిలో నిలకడగా రాణిస్తున్న చికిత మరో మారు దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేందుకు పట్టుదలతో ఉందని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. చికిత ఎంపిక పట్ల ఎలిగేడు మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాయుడిపాలెంలో పేకాట స్థావరంపై దాడినగదు స్వాధీనం






**పెదవేగి, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఏలూరు జిల్లా పెదవేగి మండలంలోని రాయుడిపాలెం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు అకస్మాత్తుగా దాడి నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10,500 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా పెదవేగి సీఐ సిహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ దాడి జరిగింది.అసాంఘిక కార్యకలాపాలు ప్రజల జీవితాలపై దుష్ఫలితాలు కలిగిస్తాయని, పేకాట, మద్యం అక్రమ రవాణా వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ఇన్స్పెక్టర్ రాజశేఖర్ హెచ్చరించారు.

## చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఘన నివాళి



**నల్లగొండ, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున సాగర్ రోడ్‌లో చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ" అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26న అధికారికంగా జయంతి నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు కొండూరు సత్యనారాయణ, రామరాజు తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మెదక్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెదక్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన జయంతి సభలో పాల్గొని ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, బీసీ సంఘాల ప్రతినిధులు ఆమె సేవలను కొనియాడారు.


# అమ్మవారి చల్లని చూపు అందరి పైన ఉండాలి

❑-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**ఆమనగల్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్ మండల కేంద్రంలో శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సాయంత్రం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ, "గ్రామదేవతలను పూజించడం మన హిందూ సంస్కృతి" అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనవాత్ పత్యనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజన్ గౌడ్, యూత్ ప్రెసిడెంట్ వడ్డే వెంకటేష్, నాయకులు సైదులు గౌడ్, శ్రీకాంత్ యాదవ్, భాస్కర్, మహేష్, దేవేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు మామిడిశెట్టి ప్రవీణ్, శ్రీశైలం (సిరి), బబులు, టిల్లు, తేజ, కృతిక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1లో ఎంపికైన వజ్జా గణపతి శాస్త్రికి హర్షాభినందనలు



**తుక్కుగుడ, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంఖాల్ గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది వజ్జా రమేష్ కుమార్ శర్మ, లక్ష్మీ నాగకుమారి దంపతుల కుమారుడు వజ్జా గణపతి శాస్త్రి తెలంగాణ రాష్ట్ర గ్రూప్–1లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్‌గా ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలు రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. యువతకు ఆదర్శంగా నిలిచే ఈ విజయాన్ని గ్రామస్థులు గర్వంగా భావిస్తున్నారు.

## మనోహరాబాద్‌లో కూచిపూడి, భరతనాట్యం సందడి



**మనోహరాబాద్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలోని భవానీ మాత మండపంలో గురువారం రాత్రి శ్రీ భవానీ మాత ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నాట్య శిల్పి ఆర్ట్స్ అకాడమీ బృందం (సదాశివపేట్) కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం గ్రామ పురోహితులు రాము శర్మ, ఉత్సవ సమితి సభ్యులు కళాకారులను సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఆస్వాదించారు.

## కొత్త డీజీపీ శివధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సత్తు వెంకటరమణారెడ్డి



**ఇబ్రహింపట్నం,సెప్టెంబర్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తెలంగాణ రాష్ట్ర డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది . తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నియామితులైన బత్తుల శివధర్ రెడ్డి ఇబ్రహింపట్నం నియోజకవర్గం తులేకలాన్ ( పెద్దతుండ్ల ) గ్రామానికి చెందిన బత్తుల శివధర్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# భాగ్యరధి కాలేజీలో బతుకమ్మ సందడి



**షాపూర్ నగర్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాపూర్ నగర్‌లోని భాగ్యరధి డిగ్రీ కాలేజీలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మను అలంకరించి, పాటలతో నృత్యాలు చేస్తూ పండుగ ఉత్సాహాన్ని చాటారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జయశంకర్ శంకర్ పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. బోధనా, బోధనేతర సిబ్బంది కూడా పాల్గొని తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని స్మరించుకున్నారు. బతుకమ్మలతో, పూల సువాసనలతో కళకళలాడిన కాలేజీ ప్రాంగణం విద్యార్థుల నృత్యాలతో సందడిగా మారింది.

## జ్ఞానశక్తి పెంపుకు పుస్తక పఠనం దోహదపడుతుంది

- జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప



**ఆమనగల్లు, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో రూ.150 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటైన గ్రంథాలయాన్ని జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అండే కార్ యాదిలాల్‌తో కలిసి శుక్రవారం ప్రారంభించారు.గ్రంథాలయ ఏర్పాటుకు పుస్తకాలు, ఫర్నిచర్, కంప్యూటర్, ప్రింటర్, బీరువా సమకూర్చిన రంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయవాది శశికాంత్‌ను జడ్జి అభినందించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ "జ్ఞానశక్తి పెంపుకు పుస్తక పఠనం దోహదపడుతుంది. ముఖ్యంగా యువ న్యాయవాదులు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సిద్ధమవ్వాలి" అని సూచించారు.బార్ అసోసియేషన్‌కు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని శశికాంత్ తెలిపారు. అనంతరం ఆయనను న్యాయవాదులు సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో పిపి కార్తీక్, దుడ్డ ఆంజనేయులు, జమీల్ అహ్మద్, రామకృష్ణ, గణేష్ గౌడ్, పసుపుల మల్లేష్, కొప్పు కృష్ణ, శేఖర్, మధు, శ్రీశైలం, శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బంగారం మైసమ్మ గుడి ఎదుట బతుకమ్మ వేడుకలు



**బోడుప్పల్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంపదలో అతి ముఖ్యమైన "బతుకమ్మ పండుగ"ను పురస్కరించుకుని, శనివారం సాయంత్రం బోడుప్పల్ బంగారం మైసమ్మ గుడి ఎదుట బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఏ. శైలజ తెలిపారు. ఈ పండుగ సహజసిద్ధమైన పూలతో సంప్రదాయబద్ధంగా జరుపుకునే ఏకైక పండుగగా, మహిళల్లో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకునే పండుగగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేయాలని కమిషనర్ శైలజ విజ్ఞప్తి చేశారు.

## ఐలమ్మ జయంతి కార్యక్రమాలకు నిధులు పెంచాలని రజక సంఘం డిమాండ్



**కరీంనగర్,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ రోడ్ మల్టీప్లెక్స్ చౌరస్తా వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, తూతూ మంత్రంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని దుడ్డెల ప్రశాంత్ విమర్శించారు. రానున్న రోజుల్లో ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పూసాల శ్రీకాంత్, జంగలపెల్లి శంకర్, మునిగంటి అశ్విన్, గంగాధర్ లక్ష్మణ్, కాల్వ మధు, బాలరాజు, వేదిరే వెంకటేష్, శ్రీనివాస, చాట్ల తిరుపతి, కిషన్, బి.రాజు, ఐలన్న పీ.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని నవ వధువు ఆత్మహత్య

❑కడ్తాల్ మండలం సాలార్ పూర్ లో ఘటన



**కడ్తాల్, సెప్టెంబర్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**
ఉరేసుకొని నవ వధువు ఆత్మహత్య చేసుకున్న ఘటన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం సాలార్ పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. శుక్రవారం సీఐ గంగాధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాలార్ పూర్ గ్రామానికి చెందిన శ్రీను కూతురు శిరీష (20) ని అదే గ్రామానికి చెందిన వడ్తవత్ రాకేష్ కు ఐదు నెలల క్రితం ఇచ్చి వివాహం చేశారు. నూతన దంపతులు అంత బాగానే ఉన్నారు. ఈ నెల 25న ఉదయం 11గంటల ప్రాంతంలో శిరీష ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తండ్రి నేనావత్ శ్రీను పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు. శిరీష ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

-కడ్తాల్ మండలం మైసిగండిలో ఘటన



**కడ్తాల్, సెప్టెంబర్ 26 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. శుక్రవారం సీఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామానికి చెందిన రమణమోని యాదయ్య (49) గొర్రెల కాపరి అను అతను మైసిగండి శివారులో గురువారం రాత్రి నడుచుకుంటూ వెళ్తుండగా హైదరాబాద్ నుంచి కల్వకుర్తి వైపు వెళ్తుండగా యాదయ్యను ఢీకొంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలిస్తుండగా మహేశ్వరం గేటు శివారుకు చేరుకోగానే మృతి చెందినట్లు సీఐ తెలిపారు. మృతుని తమ్ముడు కుమారుడు మహేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**మహేశ్వరం, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మహేశ్వరం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ సందర్భంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య మాట్లాడుతూ "ఐలమ్మ పోరాటం నిజాం పాలనపై తెలంగాణ సమాజం చేసిన తిరుగుబాటుకు ప్రతీక. ఆమె ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం" అని పేర్కొన్నారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో ఐలమ్మ పాత్రను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**బాలాపూర్,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆర్.కె.పురం డివిజన్‌లోని బాబు జగ్జీవన్ రావ్ భవన్ వద్ద నిర్వహించిన వేడుకల్లో టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం. నిస్వార్థ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి" అని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పగడాల ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల్లో పూన్న గణేష్, చిలుక ఉపేందర్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్వర్ యాదవ్, పగడాల శ్రీశైలం, రామకృష్ణ గౌడ్, బొడ్డుపల్లి నగేష్, అంజి, డల్లి, నర్సింహ చారి, కిట్టు, అనీల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కులవివక్ష తో మహిళా పై దాడిని ఖండించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్

❑ బిదుగ్యాల గ్రామంలో తక్కువ కులం వాడు అమ్మాయిని పెళ్లి చేసుకున్నా డ ని కులవివక్షతో బాధిత దళిత మహిళపై దాడి.



**దేవరకొండ సెప్టెంబర్ 26. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్గొండ జిల్లా పరిధిలోని కులం అహంకారంతో అత్యంత పాశువికంగా తీవ్ర ఆగ్రహంతో ఒక దళిత మహిళ ఇంటిలోకి చొరబడి దళిత మహిళల పై అహంకారంతో కుల వివక్షతో అగ్రవర్ణాల వ్యక్తులు దాడి చేసి కాళ్లు పక్కటెముకలు విరగొట్టిన ఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది, ఈ ఘటన నల్గొండ జిల్లా పి ఏ పల్లి మండల కేంద్రంలోని . దుగ్యాల గ్రామంలో అదే గ్రామానికి చెందిన ఖమ్మం పాటీ అంజయ్య తండ్రి చంద్రయ్య కుమార్తెను అదే గ్రామానికి చెందిన ఎర్ర . చంద్రబాబు. ప్రేమించి ఒక సంవత్సరం క్రితం గుడిలో వివాహం చేసుకున్నాడు సంవత్సరం నుండి వారు హైదరాబాదులో బ్రతుకుతున్నారు, ఈ మధ్యకాలంలో అమ్మాయి తండ్రి అంజయ్య తాతకు బాగాలేదని పదేపదే ఫోన్ చేసి అమ్మాయిని పిలిపించుకొని అమ్మాయిని మనసు మార్పించడం కోసం మద్దిమడుగు ఏరియా తీసుకెళ్లి, అల్లుడు చంద్రబాబు ఫోన్ చేయగా అమ్మాయిని పంపించను ఏంచేసుకుంటావో చేసుకో అని అత్యంత దుర్మార్గంగా మాట్లాడినాడు, అంతలో చేసేదేమో లేక దగ్గరలో ఉన్న స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేసి అక్కడ పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది , అనంతరం ఎర్ర చంద్రబాబు, హైదరాబాద్ వెళ్ళిపోగా ఇంటికాడ ఉండే మో అని ఉద్దేశంతో అంజయ్య భార్య వేరే చుట్టాలు ముక్కుముడిగా ఎర్ర చంద్రబాబు,ఇంటికిరాత్రి 10:00 గం,సమయంలో అందరూ నిద్రిస్తున్న టైం లో ఇంట్లోకి చొరబడి రోకలి బండ సెంట్రింగ్ కర్రతో వచ్చి . విచక్షణ రహితంగా కొట్టి. రెండు కాళ్ల విరగగొట్టి పక్కటే మికలువిరగొట్టి వెళ్లిపోయే రనిబాధితురాలి కుమారుడుచంద్రబాబు తెలిపారు. అత్యంత పాషవికంగా కుల అహంకారంతో కుల వివక్షతో చంపడానికి దాడికి పాల్పడి న.ఈ ఉదంతాన్ని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ . నల్గొండ జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నాయకులు విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దళిత రత్న డా.బుర్రి వెంకన్న, సంఘం నాయకులు మాట్లాడుతూ కులంకార దురంకారంతో ఒక. దళిత మహిళ ఇంట్లోకి చొరబడి కులంకారంతో వేట కొడవలి కర్రలతో కాళ్లు విరగ్గొట్టి పక్కటెముకలు విరగగొట్టడాన్ని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్రం, పీఏ పల్లి . మండల కమిటీ ద్వారా తీవ్రంగా ఖండిస్తూ ఎక్కడ చూసినా అసమానతతో కుల వివక్షతతో మనిషిని మనిషిగా చూడకుండా తరచూ దళితులపైన అనేక దాడులు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఉదాంతాలను ఆపడంలో తీవ్రంగా విఫలమైతుందని , దళిత బహుజన చట్టాలను పరిరక్షించడంలో అసమర్థతకు లోనవుతుందని, ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించాలని సంబంధిత పోలీస్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితుల ను అన్ని రకాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు. కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బతుకమ్మ వేడుకలు






**ఇబ్రహీంపట్నం,సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
తెలంగాణ రాష్ట్రంలో గొప్పగా జరుపుకునే బతుకమ్మ (పూల పండుగ) నేడు ప్రపంచ వ్యాప్తమైంది అని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి వనపర్తి బంద్రీనాథ్ గుప్త అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా మహిళా విభాగ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోనీ తీగల విక్రమ్ రెడ్డి గ్రౌండ్ మిర్ పేట రంగారెడ్డి జిల్లా సెప్టెంబర్ 27 రోజు సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు బద్రినాథ్ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారయణ గుప్త ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు . కావున రంగారెడ్డి జిల్లా నుంచి మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై అనుచిత వ్యాఖ్యలున్యాయవ్యవస్థకు కలంకం




**కరీంనగర్,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై సిద్దిపేట బార్ అసోసియేషన్‌కు చెందిన ఇద్దరు న్యాయవాదులు అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ సభ్యుడు జక్కనపల్లి గణేష్ ఆరోపించారు.వాట్సాప్ గ్రూప్‌లో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మురళీమోహన్ రావ్, పొద్దుటూరి శ్రీకాంత్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, న్యాయవ్యవస్థకు కలంకం కలిగించేలా ప్రవర్తించిన వారిని బార్ కౌన్సిల్ శాశ్వతంగా ప్రాక్టీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.'షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అత్యున్నత పదవిలో ఉన్నా, మనువాద దుర్హంకారంతో అగౌరవం చేయడం బాధాకరం" అని గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

## రామగుండంలో బిఎంఎస్ విజయోత్సవ ర్యాలీ




**రామగుండం,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ఎన్టిపిసి ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో బిఎంఎస్ విజయం సాధించడంతో రామగుండంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బీజేపీ నాయకులు సోమరపు లావణ్య, అరుణ్ కుమార్ పాల్గొని గెలుపొందిన కార్మికులను అభినందించారు. అనంతరం మిఠాయిలు తినిపించి శాలువాలతో సత్కరించారు.

## వనపర్తి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం భారీ వర్షాలు



**వనపర్తి సెప్టెంబర్ 26( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
వనపర్తి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండగా మధ్యాహ్నం తరువాత పలు మండలాల్లో వర్షం ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో రహదారులపై నీరు నిల్వగా, పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జిల్లా కేంద్రంతో పాటు పెబ్బేరు, కొత్తకోట, అమరచింత, గోపాల్పేట, మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయింది. వర్షంతో చెరువులు, వాగులు నిండిపోతుండగా, రైతులు కొందరు కొందరుఆనందం వ్యక్తం చేశారు. అయితే వర్షానికి రహదారి రవాణాకు కొంత అంతరాయం కలిగింది. విద్యుత్ సరఫరా కూడా కొన్ని చోట్ల నిలిచిపోయింది. వాతావరణ శాఖ తాజా హెచ్చరిక ప్రకారం వనపర్తి జిల్లా సహా మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో వచ్చే రెండు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పనులు తప్ప బయటకు వెళ్లవద్దని అధికారులు సూచించినట్టు సమాచారం.

## శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఉప్పల







**ఎల్బీనగర్,సెప్టెంబర్26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొత్తపేట మరియు నాగోల్ లోని బండ్లగూడ లో దుర్గ దేవి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సవ్యంగా, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలి

❑ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి







**నల్లగొండ ,సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
శుక్రవారం ఉదయాదిత్య భవన్లో గ్రామపంచాయతీ ఎన్నికలపై స్టేజి 1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రెటర్నింగ్ అధికారులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎన్నికలలో సొంత నిర్ణయాలను తీసుకోవద్దని, రాజ్యాంగబద్ధంగా నిర్వహించే ఎన్నికలలో తప్పులు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుండి ప్రతి ఉద్యోగి ఎన్నికల సంఘం నియంత్రణలో పనిచేయాల్సి ఉంటుందని, అందువల్ల తప్పులు జరగకుండా ఎన్నికల సంఘం జారీచేసిన హ్యాండ్ బుక్ ను, ఇతర నియమ, నిబంధనలను పూర్తిగా చదవడమే కాకుండా, ముఖ్యమైన అంశాలను మార్కు చేసుకోవాలన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలో రీపోల్ అన్నది లేకుండా చూడాలని ,అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. విధుల నిర్వహణలో అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో సరైన వెలుతురు, ఇతర మౌలిక వసతులు ఉండాలన్నారు .ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటులో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున ఎన్నికల విధులకు నియమించే ఉద్యోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టి ఏ, డి ఏ లు సైతం చెల్లించడం జరుగుతుందని, అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి గ్రామపంచాయతీ ఎన్నికలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని పునరుద్ఘాటించారు.

## సింగరేణిలో క్రీడాభివృద్ధికి కృషి

❑దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు



**భూపాలపల్లి,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సింగరేణిలో క్రీడాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. భూపాలపల్లి కృష్ణకాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో, సింగరేణి వర్క్ పీపుల్ మరియు గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంపెనీ లెవెల్ బాడీ బిల్డింగ్, పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉద్యోగులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత సాధించగలరు. క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చు" అని సూచించారు. భూపాలపల్లి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలో బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబరుస్తుండటం అభినందనీయమని అన్నారు. అనంతరం వివిధ కేటగిరీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్పీ నరేష్ నాయక్, డీఎస్పీ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.అదేరోజు అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యుత్, నీటి సరఫరా, పారిశుధ్యం, భద్రత, ఆరోగ్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు."గతేడాది కొంతమంది అల్లరి మూకలు గొడవకు పాల్పడిన నేపథ్యంలో, ఈసారి అలాంటి ఘటనలు జరగకుండా పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలి. ఉత్సవాలు ప్రజాస్వామ్య పండుగలా అందరికీ ఆనందాన్ని పంచేలా విజయవంతంగా నిర్వహించడమే లక్ష్యం" అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు.

# సంఘ్ శతాబ్ది – సమాజ స్ఫూర్తి యాత్ర





విజయదశమి పర్వదినం 1925లో నాగపూర్‌లో డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అప్పటి నుంచి దేశవ్యాప్తంగా సమాజాన్ని సంఘటితం చేస్తూ, అచంచల నడక సాగిస్తోంది. ఈ విజయదశమి నాటికి సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటోంది. ఇది కేవలం ఒక సంస్థ శతాబ్ది మాత్రమే కాదు, సమాజ సాధనకు, సాంస్కృతిక పునరుజ్జీవనానికి ప్రతీక.

**సంఘ్ లక్ష్యం – సమాజమే శక్తి**

డాక్టర్ హెడ్గేవార్ స్పష్టమైన దృక్కోణం: "సంఘ్ ఒక సంస్థ కాదు, యావత్ సమాజమే సంఘ్."

హిందూ సమాజం ఒకే దిశలో కదలగలగాలి, ఒకే స్వరంతో భారతమాత గురించి గళమెత్తగలగాలి అనే ఆలోచనతో ఆయన ప్రారంభించిన ఈ యాత్ర, నేడు కోట్లాది ప్రజల మనోభావాలకు ప్రేరణగా నిలుస్తోంది. రజతోత్సవం కూడా జరపరాదని ఆయన చెప్పినది సంఘ్ ఆలోచనలోని గంభీరతను సూచిస్తుంది. ఉత్సవం కంటే సమాజ సాధనకే ప్రాధాన్యం.

**అభివృద్ధి యాత్ర – నాలుగు దశలు**

ప్రథమ దశ (1925 1947): స్వాతంత్ర్యం వరకూ ఏకాగ్రతతో సంఘటనపై దృష్టి. హిందూ సమాజం ఏకమవ్వగలదనే నమ్మకాన్ని నాటడం.

రెండవ దశ (1947 –1990): విద్య, విద్యార్థి, కార్మిక, వ్యవసాయ, ఆదివాసీ, రాజకీయ తదితర రంగాల్లో 35కిపైగా అనుబంధ సంస్థలు పుట్టుకొచ్చి సమాజ జీవితంలో మేళవడం.

మూడవ దశ (1990–ప్రస్తుతం): సేవా విభాగ్, సంపర్క్ విభాగ్, ప్రచార్ విభాగ్, ధర్మ జాగరణ్, గ్రామ్ వికాస్ వంటి విభాగాల ఆరంభం. సామాజిక సమరసత, సద్భావన, కుటుంబ బంధాల బలపరచడం, గోసేవా–గోసంవర్ధన్, పర్యావరణ సంరక్షణ వంటి విభిన్న కార్యక్రమాలు.

నాలుగవ దశ (ప్రస్తుతం): ప్రతి స్వయంసేవకుడు కేవలం శాఖలోనే కాదు, సమాజంలోని ప్రతి రంగంలో పరివర్తనకు చురుకైన పాత్ర వహించాలి అనే పునరుద్ఘాటన.

**సమాజ కేంద్రీకృత కృషి**

సంఘ్ యాత్రలో ప్రధానంగా రెండు అంశాలు ప్రతిఫలిస్తున్నాయి

1. సేవా దృక్పథం – సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సాయం, విద్యా సదుపాయాలు, గ్రామాభివృద్ధి.
2. సంస్కృతి సంరక్షణ – కుటుంబ ప్రబోధం, గోవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, మత మార్పిడుల నిరోధం.

ఈ రెండు స్థంభాలపై సంఘ్ సమాజాన్ని దశాబ్దాలుగా ముందుకు నడిపిస్తోంది.

**శతాబ్ది ఉత్సవాల అర్థం**

ఈ ఉత్సవాలు కేవలం వేడుకలు కావు. సంఘ్ శతాబ్ది సమాజానికి ఒక ఆత్మపరిశీలన – "మనమందరం కలిసికట్టుగా సర్వతోముఖ అభివృద్ధికి ఏం చేయాలి?" అనే ప్రశ్నకు సమాధానం. ప్రతి స్వయంసేవకుడు తన కుటుంబం పట్ల కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, సమాజం పట్ల బాధ్యతను నెరవేర్చాలని సంఘ్ స్పష్టం చేస్తోంది.

శతాబ్దం పొడవునా నడిచిన ఈ యాత్ర, భవిష్యత్తు తరాలకూ స్ఫూర్తి నింపే సమాజ మార్గదర్శిగా నిలవడం అనివార్యం.

**వ్యాసకర్త**

చెరుకు జంగయ్యగౌడ్
సామాజిక కార్యకర్త



## బతుకమ్మ, దసరా పండుగలపై సమీక్ష

-ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగలను పురస్కరించుకొని, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సోమవారం జరగనున్న సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. త్రాగు నీరు, విద్యుత్, పారిశుద్యం, భద్రత వంటి సౌకర్యాలను పండుగకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు.పండుగలు ప్రజల ఆనందానికి, సంస్కృతికి ప్రతిరూపంగా నిలుస్తాయని, వాటిని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో కృషి చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతతకు నోడల్ అధికారుల దృష్టి



**నల్లగొండ,సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించిన స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎన్నికల విధుల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్లో జరిగిన ఈ సన్నద్ధత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోకుండా, ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ కేంద్రీకరించాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, ట్రాన్స్పోర్ట్, ఎన్నికల వ్యయ నిర్వహణ తదితర అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తమ శాఖల సిబ్బంది సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడ అపోహలకు తావివ్వకుండా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, నోడల్ అధికారులైన వివిధ శాఖల ప్రతినిధులు హాజరయ్యారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి మ్యాన్ పవర్, ట్రాన్స్పోర్ట్, మెటీరియల్, ట్రైనింగ్, మీడియా, హెల్ప్‌లైన్, నివేదికలు, వ్యయ నిర్వహణ, ప్రవర్తనా నియమావళి, పరిశీలకుల వ్యవస్థ, బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పత్రాల నిర్వహణ వంటి విభాగాలకు ప్రత్యేక నోడల్ అధికారులను జిల్లా కలెక్టర్ నియమించారు.

## కల్వకుర్తి సబ్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోట్ల వెంకటరమణకు ఘన సన్మానం

**కల్వకుర్తి, సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని కోట్ల వెంకటరమణ అడ్వకేట్ నివాసంలో ముదిరాజ్ సేవకుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కల్వకుర్తి సబ్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమితులైన సందర్భంగా, కుల సంఘం తరపున శాలువాతో ఆయనను సత్కరించారు. 26 సంవత్సరాలుగా అడ్వకేట్గా, నోటరీగా సేవలందించిన



వెంకటరమణ, మూడు సంవత్సరాల పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా కొనసాగడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవకుల సంఘం సభ్యులు రాజు, రామకృష్ణ, సుధాకర్, విజయ భాస్కర్, శ్రీను, సురేష్, శివ ప్రసాద్, రమేష్, గణేష్, సాయి, రంగ, జనార్ధన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ, సెప్టెంబర్ 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అజరామరమైన పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ జయంతిని వెల్దండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ "భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తికోసం సాగిన పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన పౌరుషం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది" అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో రేవల్లి రవి, రేవల్లి బాలస్వామి, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, రేవల్లి రాఘవేందర్, రేవల్లి శ్రీనివాసులు, రామకృష్ణ, మల్లేష్, సత్యం, మస్తాన్, బిక్షపతి, దర్గయ్య, రమేష్, సాయి, కృష్ణయ్య, జంగయ్య, రాజు, శ్రీను, భరత్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఉద్యోగ నియామక పత్రాలు అందచేసిన టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాసబ్‌ట్యాంక్‌లోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, అంతర్జాతీయ సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టాస్క్ సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ 'ఆర్థికంగా వెనుకబడిన వర్గాల యువతకు ప్రాధాన్యతనిస్తూ, ఇంటెన్షిప్ ట్రైనింగ్ అనంతరం ప్రాక్టికల్ పనితీరు ఆధారంగా ఎంపిక చేస్తున్నాం. విద్యార్థుల వార్షిక ఆదాయం సుమారు 6 లక్షలు ఉంటుంది. గతేడాది 62 మందికి ఉద్యోగాలు లభించగా, ఈసారి మరో ఐదుగురు ఎంపికయ్యారు" అని తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న విద్యార్థులు టాస్క్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన యెన్నం శేఖర్ రెడ్డి



**వెల్దండ, సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇష్టదైవమైన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్వకుర్తి బీజేపీ పార్టీ కాంస్టిట్యువెన్సీ ఇంచార్జ్ యెన్నం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజలు ఘనంగా జరిగాయి. దుర్గామాత ఆలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ యూత్ సభ్యులు దేవేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, పిల్లి దేవేందర్, బాదపల్లి కొండలు, అరుణ్ కుమార్, రాజీవ్, మనీష్, అనిత, ఈశ్వర్ గౌడ్, శేఖర్ గౌడ్, నాగరాజు, ప్రశాంత్, సాయి, బాబి, రాజేష్, వేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ప్రజలకు సూచనలు చేసిన ఎస్పీ వైభవ్ గైక్వాడ్




**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్రంలో వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలకు, వాగులు, వంపులు, చెక్‌డ్యాముల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు. చెట్ల క్రింద నిల్చోవద్దని, కరెంటు వైర్లు, ఎలక్ట్రిక్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాత ఇళ్లలో, షెడ్లలో నివసించకుండా భద్రమైన ప్రదేశాల్లో ఉండాలని, తడి చేతులతో స్విచ్‌బోర్డులను ముట్టుకోరాదని తెలిపారు. వాహనాలు సరైన స్థితిలో ఉండేలా చూసుకోవాలని, అధిక వేగంతో నడపరాదని, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


## మహబూబాబాద్ పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా




**మహబూబాబాద్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జయంతి సందర్భంగా పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది ఐలమ్మ ధైర్యాన్ని, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ విజయప్రతాప్, ఎస్ బి డిసిఆర్ బి సీఐ సత్యనారాయణ, ఎస్ఐ వెంకన్న, జితేందర్, ఆర్ఎస్ఐ శేఖర్, డిపివో అధికారులు, కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొని ఆమె సేవలను ఘనంగా కొనియాడారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి

- కరీంనగర్‌లో జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్



**కరీంనగర్, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వెట్టి చాకిరి విముక్తికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, "భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తికోసం పోరాడిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయం" అని పేర్కొన్నారు. కలెక్టర్ పమేలా సత్పతితో పాటు అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాచకొండ నరేష్, కొత్తకొండ రాజయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, రాచకొండ కొమురయ్య, డ్రై క్లీనింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూత్కూరి శివకృష్ణ, తిమ్మాపూర్ మండల్ ప్రెసిడెంట్ పున్నం శ్రీనివాస్, బీజేపీ నాయకుడు ఉప్పరపల్లి శ్రీనివాస్, మునిగంటి కుమార్, చింతకుంట గ్రామ శాఖ అధ్యక్షుడు కిట్టు, మైలారం శ్రీనివాస్, తడిగొప్పుల సతీష్, కొల్లూరి కుమార్ కిరణ్, తొట్టి శ్రీనివాస్, మహేష్, గంగిపల్లి రాజు, గంగిపల్లి విష్ణు, గంగిపల్లి నాగరాజు, రాజు, పంతంగి రవి, వల్లంపాటి శ్రీనివాస్, మునిగంటి లింగయ్య, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ కుల సంఘాల నాయకులు ఐలమ్మ సేవలను స్మరించుకుంటూ ఆమె చూపిన ధైర్యాన్ని, పోరాటాన్ని కొనియాడారు. ఈ జయంతి వేడుకలు ప్రజలలో చైతన్యాన్ని నింపాయి.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**అచ్చంపేట, సెప్టెంబర్ 26 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ మాట్లాడుతూ "భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని పేర్కొన్నారు. అనంతరం ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట టౌన్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు గౌస్ పాష, బల్మూర్ మండల్ అధ్యక్షులు చందు నాయక్, తాలూకా కార్యదర్శి గోలి రాములు, మండల ఉపాధ్యక్షులు రాజు, కె. మహరాజ్, కె. హనుమంతు, కె. చింటూ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పోరు పై గ్రామాల్లో ఉత్కంఠత

- కొందరిలో ఆశా మరికొందరిలో నిరాశ
- సీట్ల కేటాయింపు లో చక్రం తిప్పారా?
- గ్రామాల్లో ఎక్కడ చూసిన ఇదే చర్చ




**ఎలిగేడు, సెప్టెంబర్ 26(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: స్థానిక పోరుపై గ్రామాల్లో ఉత్కంఠత వాతావరణం నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన గడువు సెప్టెంబర్ 30 తో ముగియనుంది. ఈలోపే రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసి ఎన్నికల షెడ్యూలు విడుదల చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అధికారులు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కేటాయింపు పై కసరత్తు చేశారు. గత నాలుగు రోజుల నుండి గ్రామాల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి అయినట్లు చర్చలు నడుస్తున్నాయి . ఎలిగేడు మండల పరిధిలో 12 సర్పంచ్ 6 ఎంపీటీసీ స్థానాలతో పాటు జడ్పిటిసి స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. ఈ క్రమంలో రిజర్వేషన్లు ఏ విధంగా ఉండబోతున్నాయో అనే కంగారు స్థానిక నాయకుల్లో స్పష్టంగా కనిపిస్తుంది. మండలంలో మేజర్ గ్రామపంచాయతీలు అయిన ఎలిగేడు, సుల్తాన్ పూర్ సర్పంచ్ స్థానానికి ఎస్సీ రిజర్వేషన్లు అయినట్లు వాట్సాప్ గ్రూపులో లిఖితపూర్వకంగా రాసిన ఓ పేపర్ చక్కర్లు కొడుతుంది. దీంతో ఆశావాహులకు నిరాశ ఎదురవుతుంది. ఈ రెండు గ్రామాల్లోని పలువురు బీసీ, ఓసీ వర్గానికి చెందిన నాయకులు కుల సంఘాలను యూత్ ను మహిళా ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు వ్యూహాలకు పదును పెట్టారు. కానీ ఆ రెండు మేజర్ గ్రామపంచాయతీలు ఎస్సీ రిజర్వేషన్ అయినట్లు లీక్ కావడంతో బిసి ,ఓసి నాయకులు నిరాశకు గురయ్యారు. ఎలిగేడు సుల్తాన్ పూర్ గ్రామాలు ఎస్సీ రిజర్వేషన్ అయ్యేందుకు ఎవరో చక్రం తిప్పారు అనే ప్రచారం ఊపందుకుంది. అధికార పార్టీలో అసమ్మతి వర్గం ఏర్పడకుండా ఉండేందుకే స్థానిక నాయకుల ఊహకందని విధంగా రిజర్వేషన్ల ప్రక్రియ జరిగింది. మండల కేంద్రంలో బీసీ సామాజిక వర్గం నుండి ఈసారి బలమైన ప్రత్యర్థులు బరిలో ఉంటారు అని అందరూ అనుకున్నారు. ఎస్సీ రిజర్వేషన్ అయింది అనే ప్రచారంతో ఇప్పటివరకు వ్యూహాత్మకంగా అడుగులు వేసిన బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుల ఆశలు అడియాశలు అయ్యాయి. ఎస్సీ రిజర్వేషన్ అయినట్లు గ్రామంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఎస్సీ సామాజిక వర్గం నుండి మండల కేంద్రం సర్పంచ్ స్థానానికి మూడు నుంచి ఐదుగురు పోటీలో ఉండేట్లు కనిపిస్తుంది. ప్రస్తుతానికైతే ఎలిగేడు సుల్తాన్ పూర్ రిజర్వేషన్లపై చర్చ జోరుగా సాగుతుంది. ఏది ఏమైనప్పటికీ వివిధ పార్టీల స్థానిక నాయకులు ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నారు.

# బిజినెస్

# సూచీలకు టారిఫ్ సెగ.. ఫార్మా, ఐటీ షేర్లలో భారీగా అమ్మకాలు

### ఒక్క శాతం వరకు నష్టపోయిన సూచీలు

**ముంబై,**
దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి బాంబు పేల్చడంతో సూచీలు కుదేలయ్యాయి. బ్రాండెడ్ ఔషధ ఎగుమతులపై 100 శాతం సుంకం విధిస్తున్నట్టు ప్రకటించడంతో దేశీయ మదుపరుల్లో ఆందోళన తీవ్రస్థాయికి చేరుకున్నది. దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడంతో ఒక దశలో 800 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగిస్తూ 733.22 పాయింట్ల నష్టంతో మూడు వారాల కనిష్ఠ స్థాయి 80,426.46 వద్ద నిలిచింది. మరో సూచీ నిఫ్టీ సైతం 236.15 పాయింట్లు కోల్పోయి 24,654.70 వద్ద నిలిచింది. ట్రంప్ దెబ్బకు ఫార్మా, ఐటీ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తాయి. హెల్త్‌కేర్ ఇండెక్స్ ఏకంగా 2.14 శాతం నష్టపోవడం సూచీల పతనానికి ఆజ్యంపోసింది.
మహీంద్రా అండ్ మహీంద్రా షేరు 3.70 శాతం



నష్టపోయి లూజర్‌గా నిలిచింది.
దీంతోపాటు ఎటర్నల్, టాటా స్టీల్, బజా జ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయిం ట్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు 2 శాతానికి పైగా నష్టపోయాయి.
హెచ్‌సీఎల్ టెక్నాలజీ, భెల్, అదానీ పోర్ట్స్, హెచ్‌యూఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, మారుతి షేర్లు కూడా పడిపోయాయి.
ఎల్‌అండ్‌టీ, టాటా మోటర్స్, ఐటీసీ, రిలయన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.
బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 2 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌లు 1.96 శాతం నష్టపోయాయి.
రంగాలవారీగా టెలికాం 2.69 శాతం నష్టపోగా..ఐటీ 2.43 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్ 2.34 శాతం, టెక్నాలజీ 2.03 శాతం, కమోడిటీస్ 1.91 శాతం, మెటల్ 1.90 శాతం, సర్వీసెస్ 1.73 శాతం వరకు పతనం చెందాయి.
గత ఆరు సెషన్లలో సెన్సెక్స్ 2,587.50 పాయింట్లు లేదా 3.11 శాతం నష్టపోగా, నిఫ్టీ 768.9 పాయింట్లు లేదా 3 శాతం పడిపోయింది.
రూ.16 లక్షల కోట్ల సంపద ఆవిరి దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలతో కొనసాగుతుండటంతో మదుపరులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గడిచిన ఆరు సెషన్లలో మదుపరులు రూ.16 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ విలువ రూ.450.85 లక్షల కోట్లకు దిగొచ్చింది. అంతకుముందు వారంలో రూ.466.89 లక్షల కోట్లుగా ఉన్నది

# నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు

**న్యూఢిల్లీ,**




ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఎట్టకేలకు తన 4జీ సేవలు అందించడానికి సిద్ధమైంది. ఈ నెల 27 నుంచి తన 4జీ సేవలు 'స్వదేశీ 4జీ నెట్‌వర్క్'ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన టెక్నాలజీని ఇందుకు వినియోగించనున్నారు.క్లౌడ్ ఆధారిత సేవలను 5జీ సేవలుగా అప్‌గ్రేడ్ చేసుకునేందుకు వీలుంటుందని కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్యా సింధియా తెలిపారు. దేశవ్యాప్తంగా 98 వేల సైట్లలో ఈ నూతన సేవలు అందుబాటులోకి రానున్నట్టు ఆయన వెల్లడించారు.

# ఫార్మా రాజధానిగా హైదరాబాద్

### బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ ఎమ్‌డి

**హైదరాబాద్**



భారత ఫార్మా రంగ రాజధానిగా హైదరాబాద్ నిలిచిందని ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) ఇండియా ఎమ్‌డి వికాశ్ అగర్వాల్ అన్నారు. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల పరిధి పెరుగుతున్న నేపథ్యంలో బిసిజి తన సేవలను పలు నగరాలకు విస్తరిస్తోందని, ముంబై, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై తర్వాత ఇప్పుడు హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ఫార్మా ఉత్పత్తులలో మూడింటిలో ఒక వంతు, ఎగుమతులలో ఐదింటిలో ఒక్క వాటా కలిగి ఉందన్నారు. తెలంగాణ జిఎస్‌డిపిలో తయారీ రంగం 19.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. ఇది జాతీయ సగటు 17.7 శాతం కంటే ఎక్కువన్నారు.

# వెండి వెలుగులు.. మరో రూ.1900 పెరిగిన కిలో ధర

**న్యూఢిల్లీ,**
వెండి వెలుగులు జిమ్ముతున్నది. శుక్రవారం వెండి చారిత్రక గరిష్ఠ స్థాయికి ఎగబాకింది. కిలో వెండి ధర రూ.1,900 ఎగబాకి రూ.1,41,900 పలికింది. వెండి చరిత్రలో మునుపెన్నడు స్థాయికి ఎగబాకింది. వెండితోపాటు బంగారం పరుగులు పెట్టింది. 10 గ్రాముల పుత్తడి ధర రూ.330 ఎగబాకి రూ.1,17,700 చేరుకున్నది.ప్రస్తుత పండుగ సీజన్ కావడంతో అతి విలువైన లోహాలకు డిమాండ్ భారీగా పెరిగిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. వెండి ధరలు గురువారం తన రికార్డు స్థాయి రూ.1.40 లక్షలకు చేరుకున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర స్వల్పంగా తగ్గి 3,744.75 డాలర్లకు పడిపోగా, వెండి 45.03 డాలర్లకు పరిమితమైంది.



# భారత్ సూపర్.. సూపర్ ఓవర్‌లో లంకపై అద్భుత విజయం

### నిస్సనక సెంచరీ వృథా
### అదరగొట్టిన అభిషేక్

**దుబాయ్**
ఆసియాకప్‌లో భారత్, శ్రీలంక సూపర్-4 పోరు అభిమానులను కట్టిపడేసింది. టీ20 మజాను అందిస్తూ ఆఖరి వరకు గెలుపు దోబూచులాడిన పోరులో టీమ్‌ఇండియాదే పైచేయి అయ్యింది. నిర్ణీత ఓవర్లలో ఇరు జట్ల స్కోర్లు(202/5) సమం కావడంతో విజేతను నిర్ణయించేందుకు జరిగిన సూపర్ ఓవర్‌లో భారత్..అద్భుత విజయం సాధించింది. మొదట లంక నాలుగు బంతుల్లో రెండు వికెట్లు(కుశాల్, శనక)కోల్పోయిన రెండు పరుగులే చేసింది. ఛేదనలో టీమ్‌ఇండియా తొలి బంతికే విజయాన్నందుకుంది. అంతకుముందు భారత్ 20 ఓవర్లలో 202/5 స్కోరు చేసింది.
ఓపెనర్ అభిషేక్‌శర్మ(31 బంతుల్లో 61, 8ఫోర్లు, 2సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు తిలక్‌వర్మ(49 నాటౌట్), శాంసన్(39) రాణించారు. అసలంక, శనక ఒక్కో వికెట్ తీశారు. లక్ష్యఛేదనలో లంక 20 ఓవర్లలో 202/5 స్కోరు దగ్గర ఆగిపోయింది. ఓపెనర్ పతుమ్ నిస్సనక(58 బంతుల్లో 107, 7ఫోర్లు, 6 సిక్స్‌లు) ధనాధన్ సెంచరీతో దుమ్మురేపాడు. నిస్సనకకు తోడు కుశాల్ పెరెరా(58) అర్ధసెంచరీతో ఆకట్టుకున్నాడు. హార్దిక్, అర్ష్‌దీప్, కుల్దీప్, రానా ఒక్కో వికెట్ తీశారు.

**అభిషేక్ అదుర్స్:**
టీమ్‌ఇండియా యువ ఓపెనర్ అభిషేక్‌శర్మ..ఆసియాకప్‌లో సూపర్‌ఫామ్ కొనసాగిస్తున్నాడు. టాస్ గెలిచిన లంక..భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. టోర్నీలో ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(4)



మరోమారు నిరాశపరిచాడు. తీక్షణ రెండో ఓవర్‌లో షాట్ ఆడబోయిన గిల్..నేరుగా అతనికే క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. తుషారను లక్ష్యంగా చేసుకుంటూ మూడో ఓవర్‌లో వరుస బౌండరీలు కొట్టిన అభిషేక్..ఐదో ఓవర్‌లో చమీరాకు చుక్కలు చూపించాడు. కండ్లు చెదిరే సిక్స్‌తో మొదలుపెట్టి రెండు ఫోర్లతో దుమ్మురేపడంతో 15 పరుగులు వచ్చిపడ్డాయి. అదే దూకుడు తుషారపై కొనసాగిస్తూ రెండు ఫోర్లతో 22 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ వికెట్ నష్టానికి 71 పరుగులు చేసింది. మరోవైపు కెప్టెన్ సూర్యకుమార్(12) తన పేలవ ఫామ్‌ను కొనసాగించాడు. హసరంగా బౌలింగ్‌లో స్వీప్‌షాట్ ఆడబోయిన సూర్య..ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. ఓవైపు సహచరులు నిష్క్రమిస్తున్నా..తన జోరు తగ్గించని అభిషేక్.. అసలంక 8వ ఓవర్‌లో మెండిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఐదో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన శాంసన్..తిలక్‌వర్మకు జతకలిశాడు. పది ఓవర్లకు 100/3 స్కోరు చేసిన టీమ్‌ఇండియా వీరిద్దరి బ్యాటింగ్‌తో స్కోరుబోర్డు ఊపందుకుంది. ముఖ్యంగా శాంసన్ తనదైన శైలిలో బ్యాటు ఝులిపించాడు. కుదురుకున్న సమయంలో శనక..శాంసన్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ జోడీని విడగొట్టాడు. దీంతో నాలుగో వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత వచ్చిన హార్దిక్‌పాండ్యా(2) శాంసన్‌ను అనుసరించాడు. ఆఖర్లో అక్షర్‌పటేల్(21 నాటౌట్)తో కలిసి తిలక్‌వర్మ సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి అక్షర్ సిక్స్ కొట్టడం ద్వారా భారత్ 200 పరుగుల మార్క్ అందుకుంది.

**నిస్సనక, పెరెరా దంచుడు**
లక్ష్యఛేదనలో లంకకు ఓపెనర్ కుశాల్ మెండిస్(0) రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. ఆ తర్వాత పతుమ్ నిస్సనక, కుశాల్ పెరెరా ఇన్నింగ్స్ నిర్మించారు. రానా మూడో ఓవర్‌లో నిస్సనక, పెరెరా చెరో బౌండరీతో దంచుడుకు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత అర్ష్‌దీప్‌ను నిస్సనక ఓ ఫోర్, సిక్స్‌తో అరుసుకోగా, ఈసారి తన వంతూ అంటూ పెరెరా కూడా చెలరేగడంతో పవర్ ప్లే పూర్తయ్యే సరికి లంక 72/1 స్కోరు చేసింది. వీరిద్దరిని విడదీసేందుకు కెప్టెన్ సూర్య ఎన్ని రకాలుగా ప్రయత్నించినా లాభం లేకపోయింది. ఈ క్రమంలో 25 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న నిస్సనక ఏ దశలోనూ వెనుకకు తగ్గలేదు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని వరుణ్ 13వ ఓవర్‌లో విడదీయడంతో రెండో వికెట్‌కు 127 పరుగుల భారీ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. నిస్సనక 52 బంతుల్లో టీ20ల్లో తొలి సెంచరీ ఖాతాలో వేసుకున్నాడు. రానా వేసిన చివరి ఓవర్‌లో 12 పరుగులు అవసరమైన దశలో వికెట్ కోల్పోయి 11 రన్స్‌కు పరిమితమైంది.

**సంక్షిప్త స్కోర్లు**
భారత్: 20 ఓవర్లలో 202/5(అభిషేక్ 61, తిలక్ 49 నాటౌట్, అసలంక 1/18, శనక 1/23),
శ్రీలంక: 20 ఓవర్లలో 202/5(నిస్సనక 107, కుశాల్ పెరెరా 58, హార్దిక్ 1/7, కుల్దీప్ 1/31)

# భారత్ ఏ రికార్డు విజయం.. రాహుల్, సుదర్శన్ శతక జోరు

**లక్నో:** సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (210 బంతుల్లో 176 నాటౌట్, 16 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ శతకానికి తోడు సాయి సుదర్శన్ (100) సెంచరీతో కదంతొక్కడంతో ఆస్ట్రేలియా 'ఏ'తో జరిగిన రెండో అనధికారిక టెస్టులో భారత్ 'ఏ' రికార్డు విజయాన్ని అందుకుంది. 413 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు గాను ఓవర్‌నైట్ స్కోరు 169/2తో నాలుగో రోజు ఆట ఆరంభించిన భారత్.. 91.3



ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదనను పూర్తిచేసింది.సాయి నిష్క్రమించాక కెప్టెన్ ధ్రువ్ జురెల్ (56), నితీశ్ రెడ్డి (16బి)తో కలిసి రాహుల్ గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశాడు. కాగా భారత్‌లో ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇది విజయవంతమైన ఆరో అత్యధిక ఛేధన. ఈ జాబితాలో వెస్ట్‌జోన్.. 2010 దులీప్ ట్రోఫీ ఫైనల్‌లో సౌత్‌జోన్ నిర్దేశించిన 536 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడమే ఇప్పటిదాకా అత్యుత్తమంగా ఉంది. ఈ విజయంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో గెలుచుకుంది.

# స్పోర్ట్స్

# రౌఫ్ మ్యాచ్ ఫీజులో కోత.. ఫర్హాన్‌కు మందలింపు




**దుబాయ్**
ఆసియా కప్‌లో భాగంగా భారత్‌తో ఇటీవల ముగిసిన సూపర్-4 మ్యాచ్‌లో అభ్యంతరకర హావభావాలతో టీమ్‌ఇండియా అభిమానులను రెచ్చగొట్టేవిధంగా ప్రవర్తించిన పాకిస్థాన్ క్రికెటర్లు హరీస్ రౌఫ్, ఫర్హాన్‌పై ఐసీసీ చర్యలకు దిగింది. రౌఫ్ మ్యాచ్ ఫీజులో 30 శాతం కోత విధించగా ఫర్హాన్‌ను మందలించి మళ్లీ ఇలాంటివి చేయరాదని వార్నింగ్ ఇచ్చింది.
బీసీసీఐ ఫిర్యాదు మేరకు శుక్రవారం ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచి రిచర్డ్‌సన్ ఎదుట విచారణకు హాజరైన రౌఫ్.. మ్యా చ్‌లో తాను చేసిన సంజ్ఞ (ఆపరేషన్ సిం ధూర్‌లో పాక్ సైన్యం భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్లను కూల్చిందనేదానిని ప్రతిబింబించేలా చేతి వేళ్లతో ఆరు అని చూపించడం)లు భారత్‌ను ఉద్దేశించినవికావని విచారణలో చెప్పినట్టు తెలిసింది.

**సూర్యకు జరిమానా.. బీసీసీఐ అప్పీల్**
గ్రూప్ దశలో పాకిస్థాన్‌తో మ్యాచ్ ముగిశాక టీమ్‌ఇండియా సారథి సూర్యకుమార్ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు గాను ఐసీసీ అతడి మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది. అయితే ఐసీసీ తీర్పుపై బీసీసీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనిపై ఐసీసీకి అప్పీల్ చేసినట్టు సమాచారం.